జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 27, ఏప్రిల్ 2025

www.prajajyothinews.com



## భూభారతి-చట్టం
# పేదోడి-చుట్టం

- భూ భారతితో భూ సమస్యల శాశ్వత పరిష్కారం





## ఇసుక పర్మిషన్ ఒకచోట...
# ఎత్తేది మరోచోట

- అటువైపు... చూడని తహసిల్దార్.. మరియు సిబ్బంది
- తహసిల్దార్... అటువైపు కన్నెత్తి.... చూడని వైనం - మండిపడుతున్న రైతులు
- పోలీస్ శాఖ అటువైపు చూడాలంటున్న... పేరబోయిన గూడెం రైతులు

నాగారం ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఇసుక మన పాలసీ ఇసుక రిచ్ పర్మిషన్ ఒకచోట ఇస్తే ఇసుక ఎత్తేది మాత్రం మరోచోట అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వా నిబంధనల ప్రకారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో మన ఇసుక మన పాలసీ ఇసుక రిచ్ కు అనుమతి ఇచ్చింది. ఇసుక రిచ్ నిర్వహణకు ప్రత్యేకంగా సాండ్ రిచ్ ఆఫీసర్లను నియమించి ఇసుక పాలసి లో అవకతవకలు జరగకుండా చూసుకునే బాధ్యతను వారికి అప్పజెప్పింది. కానీ అక్కడ విధి నిర్వహణలో ఉన్న ఎస్ఆర్ ఓ మాత్రం అవేమి తమకు పట్టినట్టు వ్యవహరిస్తునా ్నరని ఆవేదన వ్యక్తం చేశారు. జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో పర్మిషన్ ఉంటే నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం శివారులో

## భూ సమస్యలను పరిష్కరించుటకే
# భూభారతి చట్టం

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



పాలక వీడు, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి ): రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన నూతన భూ భారతి చట్టం ద్వారా సాదాబైనామా దరఖాస్తుదారుల సమస్యలు పరిష్కారం అవుతాయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. శనివారం పాలకవీడు మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో రైతు వేదికలో భూ భారతి చట్టంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ. భూ భారతి చట్టం ద్వారా అధికారులకు మార్పులు చేర్పులకు అవకాశం ఉంటుందని తెలిపారు. అసైన్డ్ భూములు, ఆర్ ఓ ఆర్, పి ఓ టి లు, ఇనాం భూములు, భూదాన్ భూములు వంటి పలు రకాల భూముల పట్టా మార్పిడిలకు కొన్ని ఆప్షన్లు, మండల తాసిల్దార్లకు, ఆర్డీవోలకు ఇవ్వడం జరిగిందని, వీరిద్దరితో కానీ కొన్ని విషయాలను జిల్లా కలెక్టర్ కిఅధికరాలు ఇవ్వడం జరిగిందనిఅన్నారు.

## భూభారతి చట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

- జిల్లా కలెక్టర్ హనుమంతరావు
- భూభారతి కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హనుమంతరావు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సదస్సులో పాల్గొన్న రైతులు



ఆలేరు, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు పిలుపునిచ్చారు. శనివారం ఆలేరు పట్టణంలోని మండల తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సు

## రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగిని మృతి



## భూ భారతి చట్టాన్ని చిత్త శుద్ధితో అమలు చేయాలి

- భూ భారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరిగేలా రెవెన్యూ యంత్రాంగం పనిచేయాలి
- భూ భారతిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉంది
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



## స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

**- అన్నదానం పుణ్యకార్యం**

**- కోదాడ మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు**



**కోదాడ టౌన్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** పేదల ఆకలి తీర్చేందుకు స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న అన్నదానానికి దాతలు సహకరించడం అభినందనీయమని కోదాడ మాజీ సర్పంచ్, ట్రస్ట్ గౌరవ సలహాదారులు పైడిమర్రి సత్తిబాబు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణలో అర్వపల్లి భద్రమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన 319 వ అన్నదాన కార్యక్రమాన్ని ట్రస్టు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టి ఆదుకోవడంలో మానసిక సంతృప్తి ఉంటుందని పేదల ఆకలి తీర్చేందుకు దాతలు చొరవ తీసుకొని ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా 200 మందికి అన్నదానాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో చారు గండ్ల రాజశేఖర్, పందిరి సత్యనారాయణ, రాయ పూడి వెంకటనారాయణ, యాద సుధాకర్, వెంపటి వెంకటనారాయణ, పత్తి నరేందర్, సాయి, కొత్తూరు శ్రీనివాసరావు, వంగవీటి లోకేష్, రవికుమార్, బండారు శ్రీనివాసరావు, రామకృష్ణ, నాగేశ్వరరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో యువకుడు మృతి



**తుంగతుర్తి, ఏప్రిల్ 26,(ప్రజా జ్యోతి):** మండలంలో గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన యువకుడు పగలగాని నరహరి (32) రాత్రి చేతిలో నొప్పి రావడంతో తుంగతుర్తి ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ వైద్యుడు పరీక్షించి సూర్యాపేట ఏరియా తీసుకు వెళ్లాల్సిందిగా సూచనలు చేశారు. దీంతో నరహరిని సూర్యాపేటకు తీసుకువెళ్తుండగా మార్గమధ్యంలో తీవ్రమై గుండె నొప్పితో మృతి చెందాడు. మృతుడికి భార్య కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు ,ఆవుల కోమరవెల్లి ,సుదర్శన్ విడుదల వీరన్న శ్రీను తదితరులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## నేటి రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**మల్యాల రాములు:బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు**



**తుంగతుర్తి,ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో మాజీ సీఎం కేసీఆర్ నేడు వరంగల్ లో నిర్వహిస్తున్న ప్రతితో సభకు మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు మల్యాల రాములు శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గత పదేళ్లలో కేసీఆర్ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి నేరుగా అందించారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇప్పటికి ప్రజలు బిఆర్ఎస్ వైపే ఉన్నారని, నేడు నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు భారీ ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# సమాజ హితం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో రామ్ రెడ్డికి ఆత్మీయ సన్మానం**



**హుజూర్ నగర్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి అన్నారు. శనివారం ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సామల రాంరెడ్డికి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ హుజూర్ నగర్ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు మేధావులు, జర్నలిస్టులు, యువత అందరూ సహకరించాలన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. హుజూర్ నగర్ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు పరస్పరం సహకరించుకోవాలన్నారు. జర్నలిస్టులకు న్యాయ వ్యవస్థ పూర్తిగా అండగా ఉంటుందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం పని చేసే ప్రతి ఒక్కరికి సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు యూనియన్ ప్రతినిధి వర్గం నరేందర్ రెడ్డి, బసవోజు శ్రీనివాస చారి, షేక్ జానీ పాషా, ఆర్ పి గౌడ్, కీత రామనాథం ఇట్టి మల్లరామకృష్ణ పాల్గొన్నారు.

# భూముల భద్రతకు, భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూ భారతి చట్టం

**-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**- భూదార్ కార్డుల పంపిణీ, ప్రతి పట్టాపై భూమి సర్వే మ్యాప్**

**- ప్రతి ఏటా డిసెంబర్ లో రికార్డుల సవరణ**

**- అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**దామరచర్ల, ఏప్రిల్ 25,( ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన భూ సమస్యలను పరిష్కరించేందుకు, భూములకు భద్రత కల్పించేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సులో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిలతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి ద్వారా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారన్నారు. పట్టాలు కాక ఏళ్ల తరబడి నిరీక్షించి అనేక సంక్షేమ పథకాలకు రైతులు దూరమయ్యారని అన్నారు. రైతుల బాధలు తొలగించేందుకు రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం మేధావులతో మధనం చేసి, వందేళ్లకు పనికొచ్చే ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు నేరుగా వచ్చి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వంలోకి వచ్చి ఏడాదిలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చందన్నారు. రైతు సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్సే అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ భూభారతి చట్టంలో అనేక వెసులుబాట్లు ఉన్నాయన్నారు. ప్రతి భూమి యొక్క వివరాలు ఆన్లైన్లో నిక్షిప్తమై ఉంటాయన్నారు. ప్రతి రైతు నుండి దరఖాస్తు స్వీకరించిన వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే జరిపి, భూమి యొక్క పట్టాపైనే మ్యాప్ ముద్రించడం జరుగుతుందన్నారు. తప్పు ఒప్పులపై అప్పిలు చేసుకునే అవకాశం భూభారతిలో ఉందన్నారు. మ్యూటేషన్ కు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేకపోగా, దరఖాస్తు చేసుకున్న 31 రోజుల్లో ఆటోమెటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు. భూభారతి చట్టంపై ప్రతి ఒక్క రైతు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, తహసిల్దార్ జవహర్ లాల్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి, వీర్లపాలెం లిఫ్ట్ చైర్మన్ మామిడి వెంకన్న యాదవ్, కోటిరెడ్డి, దామరచర్ల తాజా మాజీ సర్పంచ్ బంటు కిరణ్, లక్ష్మీనరసింహస్వామి దేవాలయ చైర్మన్ పొదిల శ్రీనివాస్, బత్తుల శ్రీను, దుర్గ, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# తెలంగాణ పాడి రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మంగ నర్సింహులుకు ఘన సన్మానం

**- మంగ నర్సింలును సన్మానిస్తున్న శ్రేయోభిలాషులు**



**ఆలేరు, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** తెలంగాణ పాడి రైతు రాష్ట్ర సంఘం కన్వీనర్‌గా ఇటీవల ఎన్నికైన మంగ నర్సింహులును మిత్రులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంగ నర్సింహులుకు రాష్ట్ర కన్వీనర్ గా ఎన్నికైన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగ నర్సింహులు మాట్లాడుతూ రాష్ట్రంలోని పాడి రైతుల అభ్యున్నతికై కొనసాగనున్న నా కృషికి అందరి మద్దతు కావాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ, ఆలేరు మాజీ వార్డు మెంబర్ జింకల రామకృష్ణ యాదవ్, రాఘవ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు పులిపలుపుల మహేష్ గౌడ్, %దీ=ా% పార్టీ సాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గంగదారి సుధీర్, కల్లెం జితేందర్, భైరపాక నాగరాజు, సిలివెరీ కుమార్, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## కారు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు





**వలిగొండ ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి న్యూస్:** కారు అదుపుతప్పి పల్టీ కొట్టిన ఘటనలో యువకునికి తీవ్ర గాయాలు అయిన ఘటన మండలంలోని నర్సాపురం సమీపంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా, మండలంలోని శెనిగపురం కు చెందిన భూక్యా సతీష్ (20) ఇంటినుండి కారులో హైదరాబాద్ కు వెళుతుండగా నర్సాపురం సమీపంలోని మూలమలువు వద్ద కారు అదుపు తప్పి కల్వర్టు పైనుండి గుంతలోపడి పల్టీలు కొట్టడంతో సతీష్ కారులోనుండి కింద పడిపోయాడు. కిందపడిపోయిన సతీష్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన గ్రామస్తులు 108 కు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి క్షతగాత్రున్ని వైద్యం నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు.

# భూ సమస్యలను పరిష్కరించుటకే భూభారతి చట్టం

## - కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**పాలక వీడు, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన నూతన భూ భారతి చట్టం ద్వారా సాదాబైనామా దరఖాస్తుదారుల సమస్యలు పరిష్కారం అవుతాయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శనివారం పాలకవీడు మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో రైతు వేదికలో భూ భారతి చట్టంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ. భూ భారతి చట్టం ద్వారా అధికారులకు మార్పులు చేర్పులకు అవకాశం ఉంటుందని తెలిపారు. అసైన్డ్ భూములు, ఆర్ ఓ ఆర్, పి ఓ టి లు, ఇనాం భూములు, భూదాన్ భూములు వంటి పలు రకాల భూముల పట్టా మార్పిడిలకు కొన్ని ఆప్షన్లు, మండల తాసిల్దార్లకు, ఆర్డీవోలకు ఇవ్వడం జరిగిందని, వీరిద్దరితో కానీ కొన్ని విషయాలను జిల్లా కలెక్టర్ కిఅధికరాలు ఇవ్వడం జరిగిందనిఅన్నారు. 2014 ముందున్నటువంటి సాదాబైనామాల లబ్ధిదారుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. భూ భారతి చట్టం ద్వారా ప్రతి రైతుకు భూధార్ కార్డు అందజేయడం జరుగుతుందని చెప్పారు. పైలెట్ ప్రాజెక్టు కింద నాలుగు మండలాలలో ఈ భూభారతి చట్టాన్ని అమలు చేసి, తరువాత రాష్ట్రమంతటా విస్తరింప చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లుగా చెప్పారు. గ్రామాల్లో భూ సమస్యలు లేకుండా చూసే విధంగా ఏర్పాటు చేసిన చట్టమే భూ భారతి చట్టం అని అన్నారు.

**కొస మెరుపు: భూభారతి**




చట్టంపై అవగాహన సమావేశానికి రైతుల తక్కువ, పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్లు వీవీకేలు ఆశా వర్కర్లు అధికంగా కనిపించడంతో కలెక్టర్ కూడా కొంత అసహనం వ్యక్తం చేయడం జరిగింది. ఈ విషయంపై ప్రజలు పలు రకాలుగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, ఎంపీడీఓ లక్ష్మి, తాసీల్దార్ కమలాకర్, మండల ప్రత్యేక అధికారి శంకర్, వ్యవసాయ అధికారి కళ్యాణ చక్రవర్తి, నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి, నాయకులు గోపాల్, మోతిలాల్, సుబ్బారావు, నరసింహారావు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మున్నూరు కాపు సొసైటీ నుండి ఆర్థిక సహాయం

## - ఆర్థిక సాయం అందజేస్తున్న మున్నూరు కాపు సంఘం సభ్యులు



**ఆలేరు, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):** ఆలేరు పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎలుగల రామచంద్రయ్య కుటుంబాన్ని మున్నూరు కాపు సొసైటీ సభ్యులు శనివారం పరామర్శించారు. వారు మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. తక్షణ సహాయంగా మృతుడి కుమారుడు జగన్‌కు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పో రెడ్డి శ్రీనివాస్, ఎలుగల అంజయ్య, పత్తి రాములు, తోట మల్లయ్య, గాండ్ల సత్తయ్య, ఎలుగల స్వామి, చిరిగే శ్రీనివాసు, యేలుగల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న కలెక్టరేట్ మహా ధర్నాను జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా నాయకులు కల్లూరి మల్లేశం పిలుపు

## ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

**ఆలేరు, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):** ఈనెల 28న ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఆలేరు పట్టణంలో జరిగిన కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మల్లేశం మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అలాగే ఆలేరు పట్టణ అభివృద్ధి ఆగిపోవడం వల్ల వెంటనే ఆలేరు రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని, ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, ఆలేరు పెద్దవాగు బ్రిడ్జిని వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాధర్నాకు మద్దతుగా భువనగిరి సిపిఎం కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు.



ప్రజలంతా ఐక్యంగా పాల్గొని తమ హక్కుల కోసం పోరాటం చేయాలని మల్లేశం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, నాయకులు మొరిగాడి రమేష్, చెన్న రాజేష్, ఘనగాని మల్లేశం, మోరిగాడి స్వరూప, రచ్చ వజ్రమ్మ, దుడక గణేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మే..డే బహిరంగ సభను జయప్రదం చెయ్యాలి



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)** మే..డేన భూదాన్ పోచంపల్లిలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. శనివారం రోజున పోచంపల్లి పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించి అనంతరం మేడే కరపత్ర ఆవిష్కరణ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే..డే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలపైన భవిష్యత్ ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. మే..డే సందర్భంగా పోచంపల్లిలో నిర్వహించే బహిరంగ సభకు కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు దుబ్బాక జగన్ కార్మికులు ముత్తమ్మ శేఖర్ జంగయ్య రాజు బాలస్వామి బాబు రాజు సబిత కృష్ణవేణి పారిజాత లలిత చంద్రకళ శారద లలిత తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం:

## -జిల్లా కలెక్టర్ హనుమంతరావు

-భూభారతి కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హనుమంతరావు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

-మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సదస్సులో పాల్గొన్న రైతులు



**ఆలేరు, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు పిలుపునిచ్చారు. శనివారం ఆలేరు పట్టణంలోని మండల తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో మాట్లాడుతూ గతంలో అమలులో ఉన్న “ధరణి” చట్టాన్ని రద్దు చేసి, కొత్తగా “భూభారతి” చట్టాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు. భూభారతిలో పాత భూ సమస్యల పరిష్కారానికి స్పష్టమైన మార్గదర్శకాలు, భూ రికార్డుల సంస్కరణ, భూ హక్కుల పత్రాలు (పట్టాదారు పాస్ పుస్తకాలు) సకాలంలో అందజేయడం వంటి అంశాలు ప్రతిపాదించబడ్డాయని వివరించారు. భూభారతి ద్వారా భూముల రిజిస్ట్రేషన్, సర్వే, పట్టాదారుల మార్పిడి ప్రక్రియ మరింత సులభతరమైందని తెలిపారు. రాష్ట్రంలో భూసమస్యలు ఉన్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ భూములకు సంబంధించి పూర్తి పత్రాలను సరిచేసుకోవాలని, భవిష్యత్తులో ఆస్తి వివాదాలకు తావు లేకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ ద్వారా వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమించబడ్డాయని ఆరోపించారు. ధరణి వల్ల పలు గ్రామాల్లో రైతులు తమ స్వంత భూముల హక్కును కోల్పోయారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా రైతులకు నిజమైన న్యాయం చేయడానికి చర్యలు తీసుకుందని వివరించారు. జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టానికి అనుగుణంగా అన్ని భూ రికార్డులను డిజిటలైజ్ చేయడం జరుగుతుందని, భవిష్యత్ తరాలకు భూముల గురించి స్పష్టమైన సమాచారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతులు అవసరమైన పత్రాలను సమయానికి సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులు తమ అనుభవాలను పంచుకుంటూ, భూభారతి చట్టంపై ప్రభుత్వ ప్రతినిధులకు పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు పొందారు. ప్రభుత్వం చేపట్టిన ఈ విధానం పట్ల రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డీఏఓ గోపాల్, తహసీల్దార్ అంజిరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆడేం సంజీవ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, డైరెక్టర్లు ఎగ్గిడి యాదగిరి, కిష్టయ్య, మైసయ్య, సముద్రాల సత్యం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.ఏ. ఏజాజ్, మండల అధ్యక్షుడు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, ఓబీసీ ప్రతినిధులు ఎగ్గిడి శ్రీశైలం, తుంగ కుమార్, మల్లెల శ్రీకాంత్, జహంగీర్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలి.

## -పిడి అప్పారావు.



**నడిగూడెం, ఏప్రిల్ 26 ,ప్రజా జ్యోతి:** నడిగూడెం మండల పరిధిలోని నారాయణపురం లోగల ఐకెపి కేంద్రాన్ని శనివారం పిడి అప్పారావు సందర్శించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ రైతులు దళారుల నమ్మి మోసపోవద్దని ఐకెపి సెంటర్ నందు ధాన్యం విక్రయించుకోవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. ధాన్యం ఏ గ్రేడ్ రకానికి 2320 రూపాయలు సాధారణ రకానికి 2300 రూపాయలు చెల్లిస్తుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని రైతుల వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో దాసరి సంజీవయ్య, ఏపీఎం రామలక్ష్మి, సీసీ సాంబయ్య, పంచాయతీ కార్యదర్శి పృద్వి, సంఘ బంధం అధ్యక్షురాలు భవాని, వివో ఏ మంజుల మరియు సంఘ బంధ కమిటీ సభ్యులు రైతులు పాల్గొన్నారు

## మావోయిస్టులపై కాల్పులు విరమించి చర్చలు జరపాలి

**- జూలకంటి రంగారెడ్డి**




**మిర్యాలగూడ, ఏప్రిల్ 26, ( ప్రజాజ్యోతి ):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులపై కాల్పులు విరమించి చర్చలు జరపాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారంమిర్యాలగూడ ప్రజా సంఘాల ఐక్యవేదిక, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం కర్రెగుట్టపై డీఆర్‌జీ, సీఆర్‌పీఎఫ్, బస్తర్‌ఫైటర్స్ బలగాలను కాల్పులు విరమించి వెనక్కి రప్పించాలన్నారు. మధ్యభారతంలోఅమాయకులైన వందలాది మంది ఆదివాసీలను కేంద్ర బలగాలు చంపడం నిలిపివేయాలన్నారు. మావోయిస్ట్ పార్టీ కాల్పులు విరమించి చర్చలక ు సిద్ధమైనందున కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చర్చలు జరపాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో అంబటి నాగయ్య, వేనేపల్లిపాండురంగారావు, సీహెచ్. సుధాకర్‌రెడ్డి, రామ య్య, ప్రభాకర్, మౌజంహుస్సేన్,అరుణ,కిరణ్మయి, జ్వాలా, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆటంకంగా మారిన బీఆర్ఎస్



**చిట్యాల ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆటగాం కలిగించే విధంగా బిఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తుందని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. చిట్యాలలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యమకారులు, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులంతా బీఆర్ఎస్ పార్టీకి దూరమవట ంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఉద్యమకారులను, కళాకారులను పట్ట చుకోలేదని ఆయన విమర్శించారు. ఉద్యమకారులకు ఎల్లప్పుడూ అండగా నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఉన్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని పకడ్బందిగా అమలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామా లలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆయన విమర్శించారు. టిఆర్ఎస్ నాయకులు మాట్లాడే భాషను మార్చుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్ ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు అంతటి వెంకటేష్ గౌడ్, అద్దెల లింగారెడ్డి, కోనేటి యాదగిరి, పల్లపు బుద్దుడు, కాటం సత్తయ్య, గోపగోని నర్సింహ్మ, చికిలంమెట్ల సైదులు, యాకారి లింగస్వామి, బుస్సు శ్రీను పాల్గొన్నారు.

## ట్రాఫిక్ మళ్లింపుకు సహకరంచాలి



**చిట్యాల ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** చిట్యాల పట్టణంలో హైవే రోడ్డుపై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నందున ట్రాఫిక్ మళ్ళింపుకుగాను వ్యాపార, దుకాణాలదారులు సహకరించాలని నార్కట్పల్లి సీఐ కె.నాగరాజు కోరారు. చిట్యాల పోలీస్టేషన్ లో చిట్యాల-భువనగిరి డ్డులోని వ్యాపార, దుకాణదారులతో శనివారం ఎర్పాటు చెసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్యాల-భువనగిరి రోడ్డుకిరువైపుల ఉన్న పండ్ల, కూరగాయల, టిపిన్ సె%శీ%టర్, చికెన్ సెంటర్ లతో పాటు ఆటో యజమానులు రోడ్డుకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా అందరు సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దండు శ్రీను, ఎస్ఐ ధర్మా, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

# భూ భారతి చట్టాన్ని చిత్త శుద్ధితో అమలు చేయాలి

**- భూ భారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరిగేలా రెవెన్యూ యంత్రాంగం పనిచేయాలి**

**- భూ భారతిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉంది**

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):** భూ భారతి చట్టాన్ని చిత్త శుద్ధితో అమలు చేసి రైతులకు న్యాయం జరిగేలా రెవెన్యూ యంత్రాంగం పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భూ భారతిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ధరణిలోని సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైతుల సంక్షేమం కోసం తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని ఎలాంటి అవినీతికి పాల్పడకుండా తు.చ తప్పకుండా అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అందువల్ల రెవెన్యూ అధికారులు నిజాయితీగా పనిచేయాలన్నారు. భూములు సర్వే చేసిన తర్వాత మ్యుటేషన్ చేసినట్లయితే ఎలాంటి వివాదాలకు అవకాశం ఉండదన్నారు. ఒక ఎకరా ప్రభుత్వ భూమి కూడా మాయం కాకుండా కాపాడుతామన్నారు. మొఖా మీద ఉన్న రైతులకు హక్కు కల్పించడమే భూ భారతి ఉద్దేశమని, అందువలన రైతులు వారి భూములకు సంబంధించిన పూర్తి వివరాలను కలిగి ఉండడమే కాక మోకపై ఉండాలని కోరారు. ధరణి పోర్టల్ లో అనుభవదారు కాలం లేదని, భూ భారతిలో 4 వ సెక్షన్ లో అనుభవదారు కాలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మోకాపై ఒకరు, రికార్డులలో ఒకరు ఉంటే నిజమైన రైతులు దరఖాస్తు చేసినట్లయితే వాటిని పరిశీలించి విచారణ చేసి సారి చేస్తామన్నారు. గతంలో ధరణి లో ఏదైనా తప్పులు జరిగితే సవరించేందుకు అవకాశం లేకుండేదని, భూ భారతిలో ఆర్డీవో లేదా జిల్లా కలెక్టర్ స్థాయిలో సవరించే అధికారం ఉందన్నారు. భూసేకరణ ద్వారా సేకరించిన భూములలో ఎంజాయ్ మెంట్ సర్వేను తప్పనిసరిగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు చెప్పారు. నల్గొండ ఆర్ డి ఓ అశోక్ రెడ్డిభూ భారతి చట్టం ప్రాముఖ్యతను తెలియజేశారు. మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మ సమావేశానికి అధ్యక్షత వహించగా, మండల స్థాయి అధికారులు, రైతులు హాజరయ్యారు.



# భూభారతి-చట్టం పేదోడి-చుట్టం

**-భూ భారతితో భూ సమస్యల శాశ్వత పరిష్కారం**



**గుండాల , ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)** ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరగాలనే ధృడ సంకల్పంతో, భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, ప్రభుత్వ విప్, ఆలేరుశాసన సభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం గుండాల మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. భూభారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ,ప్రతి రైతుకు ఇక పై భూ సమస్య ఉండదని, రాష్ట్ర ప్రభుత్వం భూభారతి ప్రవేశ పెట్టిందని ఆరో ఓ ఆర్ చట్టం తో భూ సమస్యలు పరిష్కారం అవుతుందని,ధరణిలో పరిష్కారం కానీ సమస్యలన్నీ భూభారతిలో అప్పిలు వ్యవస్థ ఉన్నందున పరిష్కారం అవుతాయన్నారు. భూ రక్షణ కొరకు ప్రభుత్వం సర్వే నెంబర్ తో పాటు హద్దులతో మ్యాప్ ను రూపొందించి, పాస్ బుక్ లో ఉంచుతామన్నారు. భూ కబ్జాలు, ఆక్రమణలు ఇక పై జరగవని , భూమికి మరింత భద్రత లభించనున్నదన్నారు. చట్టం అమలు పరిచేందుకు తహసీల్దార్ లు రెవెన్యూ సిబ్బందితో గ్రామాలకు వస్తారని, దరఖాస్తు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని, నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు. ఇప్పుడు భూభారతి చట్టం ద్వారా అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని, భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని, రెవెన్యూ శాఖ సిబ్బంది గ్రామాలలో భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని, లేని పక్షంలో ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవచ్చునని, అప్పటికీ పరిష్కారం కాకపోతే కలెక్టర్ కు అప్పీలు చేసుకోవాలన్నారు. భూ భారతి చట్టంలో ని పదిహేను రూల్స్ వివరించాడు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ కృష్ణా రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ నీలిమ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ హైమావతి, జిల్లా అధ్యక్షుడు ఆండెం సంజీవ రెడ్డి, ఆలేరు కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్టంతో పేద ముస్లింలకు న్యాయం

**- బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్**

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రంలోని స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ లో వక్ఫ్ సుధార్ జెన్ జాగరన్ అభియాన్ కార్యశాల కమిటీ కన్వీనర్ చెరుకు రాము గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ 2018 సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ (%జఔజ%) నివేదిక ప్రకారము భారతదేశంలో ఎనిమిది లక్షల ఎకరాల పైగా వక్ఫ్ ఆస్తులు ఉన్నాయని వీటి విలువ 10 లక్షల కోట్ల పైనే ఉంటుందని అన్నారు. అలాగే 31 శాతం ముస్లింలు ఇప్పటికీ చాలా పేదవాళ్లుగా నివసిస్తున్నారని అయినా లక్షల కోట్లు విలువైన వక్ఫ్ ఆస్తులు వారి అభ్యున్నతికి ఉపయోగించే లేదని అవినీతి అక్రమాలకు 80 శాతం వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతమైనయని దాదాపు 70 శాతం వక్ఫ్ ఆస్తులు చట్ట విరుద్ధంగా అక్రమాలకు గురయ్యాయని మిగిలినవన్నీ మహల్స్, హొటల్స్ మరియు పరిశ్రమలకు తక్కువ ధరకు లీజుకు ఇచ్చారని మన దేశ ప్రధాని మోడీ దేశ పేద ముస్లిం ప్రజలకు న్యాయం జరగాలని వక్ఫ్ చట్టం సవరణ జరగాలని వక్ఫ్ చట్టం తేవడం జరిగినది దీని ద్వారా పేద ముస్లింలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్స్ చీటుకుల అంబదాస్ ఇడమోని అంజియాదవ్ టౌన్ అధ్యక్షులు డబ్బికార్



సాహెష్ కుమార్, చిక్క కృష్ణ ఎన్నం శివకుమార్, గంజి బసవలింగం, నోముల గణేష్, తండా రమేష్, రచ్చ సత్యనారాయణ, గొలనుకొండ ప్రభాకర్, బండిరాల సుశీల, చేరాల లింగయ్య, చౌదరిమెట్ల బిక్షపతి, ఒంటెద్దు సత్యం, గంగపురం శ్రవణ్, బడుగు శ్రీకాంత్, రచ్చ శేఖర్, భారత బాలరాజు, కటకం జ్ఞానేశ్వర్, కొండ నరేందర్, తుమ్మ లక్ష్మీనారాయణ, వంగూరి సిద్దు, వనం వెంకటేశం, మూటపురం రవి, చిట్టిమల్ల పాండు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయ సాధన కొరకే

# 28న నల్గొండలో జన జాతర

### -కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రేమిడల పరుశురాములు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 26, (ప్రజాజ్యోతి):** దేశంలో అస్పృశ్యత అంటరానితనం,కుల వివక్షత సామాజిక దోపిడీ వంటి అసమానతులపై అక్షర యుద్ధం చేసినా యోధులు మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రేమిడల పరుశు రాములు తెలిపారు. శనివారం స్థానికంగా జన జాతర పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28న సాయంత్రం ఐదు గంటలకు నల్లగొండ పెద్ద గడియారం సెంటర్లో జరిగే పూలే అంబేద్కర్ జన జాతరలో వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆటపాట మాట కళాకారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. మహనీయులు ఎదుర్కొన్న కుల వివక్షతలే వారిని శక్తివంతంగా తయారు చేశాయని చెప్పారు. సమ సమాజ స్థాపన ధ్యేయంగా సామాజిక పోరాటాలకు పదును పెడుతూ కుల వివక్షతలపై ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సామాజిక ప్రజా సంఘాలు నాయకులు కవులు కళాకారులు మేధావులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని



జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, డా రాజు, డా, మునిర్, వెంకతప్పయ్య, ఎస్ ఐ కృష్ణ, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య, జిల్లా నాయకులు దేవయ్య వెంకటయ్య, దైద నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తు కేఎంపి హెల్పింగ్ హాండ్స్ మరియు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




**మల్లేపల్లి, ఏప్రిల్ 26, (ప్రజాజ్యోతి):** యావత్ భారతదేశం ఉలిక్కిపడేలా చేసినటువంటి టెర్రరిస్టుల దాడిలో మరణం చెందిన అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ కొవ్వొత్తులతో నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ మరియు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ ర్యాలీ తీసి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద స్లోగన్స్ ఇస్తూ టెర్రరిస్టులు చేసినటువంటి ఈ ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ ఘాతుకానికి పాల్పడిన ముస్కాన్లను వెంటనే అతను మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అమాయక ప్రజలను మతం అడిగి చంపడం చాలా అమానుషమని ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యువత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ కమిటీ అధ్యక్షులు ఏడుకొండ రాము హెల్పింగ్ హాండ్స్ సభ్యులు జితేందర్ భాను రవి భరత్ గోపి వెంకటేష్ రమేష్ ఆంజనేయులు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే రజతోత్సవ సభను విజయవంతం చేయండి

### -బి ఆర్ ఎస్ పార్టీ యూత్ వింగ్ నాయకులు సయ్యద్ ఆమెర్ ఆకాష్ రాజ్

**భువనగిరి,ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)** నేడు వరంగల్ లో ని ఎల్కతుర్తి లో జరగబోయే,బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ భారీ,బహిరంగ సభను విజయవంతం చేయాలనీ,భువనగిరి పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ యాత్ లీడర్ సయ్యద్ ఆమెర్,పట్టణ నాయకులు ఆకాష్ రాజ్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ,బి ఆర్ ఎస్ పార్టీ, 25వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా తెలంగాణ,రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన భారీ ఎత్తున బహిరంగ సభ జరగ బోతుందని భువనగిరి పట్టణం నుండి,ఎస్సి ఎస్టీ బీసి మైనారిటీ లు భువనగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నాయకత్వం లో ఈ సభకు భారీగా తరలి రావాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ, 6,గ్యారంటీ లతో కాలక్షేపం, చేస్తుందని,చేసేది గోరంతా చెప్పేది కొండంత అన్న చందం గా కాంగ్రెస్ పాలన కొనసాగు



తుందని అన్నారు. కాంగ్రెస్ పాలన,లో చాలా ఇబ్బంది పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేసారు ఇదంతా,ప్రజలంతా గమనిస్తున్నారని మళ్ళీ రాష్ట్రం లో కెసిఆర్ భువనగిరి లో పైళ్ల శేఖర్ రెడ్డి అధికారం లోకి రావడం ఖాయమని అన్నారు.

## నేడు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే రజతోత్సవ సభను విజయవంతం చేయండి

### మాజీ షాదీఖానా చైర్మన్ ఇస్మాయిల్

–

**భువనగిరి,ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)** నేడు వరంగల్ లో ని ఎల్కతుర్తి లో జరగబోయే,బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ భారీ,బహిరంగ సభను విజయవంతం చేయాలనీ మాజీ షాదీఖానా చైర్మన్ ఎండీ ఇస్మాయిల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బి ఆర్ ఎస్ పార్టీ,25వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ,రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన భారీ ఎత్తున బహిరంగ సభ జరగ బోతుందని భువనగిరి పట్టణం నుండి మైనారిటీ లు ఈ సభకు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ 6,గ్యారంటీ లతో కాలక్షేపం, చేస్తుందని,చేసేది గోరంతా చెప్పేది కొండంత అన్న చందం గా కాంగ్రెస్ పాలన కొనసాగు తుందని అన్నారు. కాంగ్రెస్ పాలన,లో చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు ఇదంతా, ప్రజలంతా గమనిస్తున్నారని మళ్ళీ అధికారం లోకి కెసిఆర్ రావడం ఖాయమని అన్నారు.



## పెద్దపడిశాలలో నర్సింహస్వామి కల్యాణ మహోత్సవం





**గుండాల, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)** లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు కృష్ణమోహనచార్యులు ఆధ్వర్యంలో శ్రీ వైష్ణవ ఆగరుపద్ధతిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం నిర్వహించారు. విశ్వకేసన ఆరాధన,పుణ్యాహావాచనం ,రక్షాబంధనం ,యజ్ఞోపవితాధారణం,మాంగళ్యాధారణ ఘనంగా కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు స్వామి వారి కల్యాణ మహోత్సవానికి సహకరించిన దాతలకు సన్మానించారు. అభివృద్ధికీ ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోడిశాల నాగరాజు–మణిమాల, తోట రవి–పద్మ,డేగల శ్రీను–స్వర్ణలత,కందుకూరి చందు,గోలి చిన్న లక్ష్మయ్య–సువర్ణ,గోలి యాదగిరి–లక్ష్మీ,వారాల వెంకటేశ్వర్లు,కడారి శ్రీశైలం–రమా,రాగం శ్రీను–రజిత,గొట్టె వెంకటేష్–విజయా,బుర్ర గణేష్,మోత్కూరు నవీన్ చారి,నోముల భిక్షమయ్య,కడారి వెంకన్న,మామిడి నాగరాజు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లోని భారత్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొన్న-ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చండూరు ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ నగరంలోని హెచ్ఐసీసీ నోవాటెల్ లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ నేతలు, వివిధ దేశాల ప్రతినిధులు హాజరైన తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భారత్ సమ్మిట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉగ్రదాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి





**భువనగిరి,ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)**కాశ్మీర్ లో భారతీయులపై ఉగ్ర,దాడికి నిరసనగా భువనగిరి పట్టణ వంజరి మరియు,యువజన సంఘాల ఆధ్వర్యంలో అమరులైన కుటుంబాలకు శాంతి చేకూర్చాలని కొవ్వొత్తుల ప్రదర్శన,ర్యాలీని స్థానిక హైదరాబాద్ చౌరస్తా నుండి నల్గొండ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఎవరైతే ఇటువంటి దాడికి పాల్పడ్డారో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలోయువకులు కాలేరు సందీప్,కుమార్ బానుక బాలకిషన,రత్నమల్లికార్జున్ రత్నపురం విక్రమ్,ధాత్రకు రాజు,యాసారం తిరుపతో పోకల శివకుమార్ ఉప్పల రాము మాయ శివ కిషోర్ నిఖిల్,మరియు,యూత్ సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం నిల్వలను పరిశీలించిన కలెక్టర్...



**హాలియా,ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)** హాలియాలోని పలు రైస్ మిల్లుల్లో సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యం నిల్వలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం సాయంత్రం పరిశీలించారు. పట్టణంలోని బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ వద్ద ఐకెపి కేంద్రాల నుండి దిగుబడి చేసుకున్న ధాన్యం వివరాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా పౌర సరఫరాల అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అంతేకాకుండా దాన్యం దిగుమతులను పర్యవేక్షించి ఆయా మిల్లులకు కేటాయించిన నిల్వలపై పరిశీలన చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆమె వెంట సబ్ కలెక్టర్ మల్లెంపాటి నారాయణ అమిత్,జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్,వరుసరత్రాల మేనేజర్ హరీష్,జిల్లా రైస్ మిల్లర్స్ మాజీ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి,కరుణాసాగర్,ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగిని మృతి.



**మునగాల ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):-** మునగాల మండలం ఆకుపాముల గ్రామ శివారులో శుక్రవారం రాత్రి సాఫ్ట్ వేర్ ఉద్యోగిని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే తూర్పుగోదావరి జిల్లా భీమవరం మండలం తుందూరు గ్రామానికి చెందిన చెడే యశస్విని (24) గత మూడు సంవత్సరాల నుండి హైదరాబాదులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ హాస్టల్ లో ఉంటుంది. యశస్విని తల్లిదండ్రులు తమ గ్రామంలో వ్యవసాయం చేస్తూ ఉండేవారు. యశస్విని తన తండ్రికి బుల్లెట్టు బండిని బహుమతిగా ఇవ్వాలని కొనుగోలు చేసి శుక్రవారం సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో తన తోటి ఉద్యోగి అయిన బడ్డుపల్లి అచ్యుతా కుమార్ సహాయంతో యశస్విని స్వగ్రామమైన తుందూరుకు బయలుదేరారు. రాత్రి సుమారు 12 గంటల 30 నిమిషాల సమయంలో మునగాల మండలం ఆకుపాముల గ్రామం శివారులో అంతకుముందే రోడ్డుపై చనిపోయి ఉన్న గేదెను బుల్లెట్ బండితో ఢీకొట్టగా యశస్విని రోడ్డుపై పడిపోయింది. అదే సమయంలో హైదరాబాదు వైపు నుండి విజయవాడ వైపు వెళ్తున్న లారీ డ్రైవర్ అతివేగముగా అజాగ్రత్తగా నడపడంతో అదుపుతప్పి యశస్విని శరీర భాగాలైన తల, మెడ, కుడి చేతి నుండి వెళ్లడంతో శరీర భాగాలు నుజ్జు నుజ్జు కావడంతో యశస్విని అక్కడికక్కడే మృతి చెందగా అచ్యుత్ కుమార్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ భయంతో లారీలు వదిలి పారిపోగా, ఈ సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని లారీని అదుపులోకి తీసుకొని, యశస్విని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది. మృతురాలు బాబాయి చాడే సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మునగాల పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ధారా వెంకటరత్నం తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిర్వహించి అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## కాశ్మీర్ లో భారతీయులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**భువనగిరి,ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)** కాశ్మీర్,పహల్గమ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా భువనగిరి మండలం లోని అనంతారం గ్రామంవద్ద,గ్రామ యువకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి చనిపోయిన వారి ఆత్మ కు శాంతి,చేకూరాలని గాయ పడిన వారు తొందరగా కోలుకోవాలని కోరుకుంటూ గ్రామస్థులు పార్టీలకు అతీతంగా,మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయులను చంపిన వారిని ఉరి శిక్ష వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇలియాస్ మోహమ్మద్,ఫక్కిరు కొండల్ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్,చిందం మల్లి కార్జున్,నాయకులు విఠల్ వెంకటేష్ హరిబాబు, దండబోయిన,బాలరాజు, సురేందర్ రెడ్డి కొండల్,ఎర్ర మహేష్,పల్లెపాటి రాంబాబు, బొట్టు మల్లేష్ తదితరులు, గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

# ఇసుక పర్మిషన్ ఒకచోట...
# ఎత్తేది మరోచోట

**- అటువైపు... చూడని తహసిల్దార్.. మరియు సిబ్బంది**

**- తహసిల్దార్... అటువైపు కన్నెత్తి.... చూడని వైనం**

**- మండిపడుతున్న రైతులు**

**- పోలీస్ శాఖ అటువైపు చూడాలంటున్న... పేరబోయిన గూడెం రైతులు**



**నాగారం ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి.** ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఇసుక మన పాలసీ ఇసుక రిచ్ పర్మిషన్ ఒకచోట ఇస్తే ఇసుక ఎత్తేది మాత్రం మరోచోట అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వా నిబంధనల ప్రకారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో మన ఇసుక మన పాలసీ ఇసుక రిచ్ కు అనుమతి ఇచ్చింది. ఇసుక రిచ్ నిర్వహణకు ప్రత్యేకంగా సాండ్ రిచ్ ఆఫీసర్లను నియమించి ఇసుక పాలసి లో అవకతవకలు జరగకుండా చూసుకునే బాధ్యతను వారికి అప్పజెప్పింది. కానీ అక్కడ విధి నిర్వహణలో ఉన్న ఎస్ఆర్ ఓ మాత్రం అవేమి తమకు పట్టినట్టు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో పర్మిషన్ ఉంటే నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం శివారులో ఇసుక ఎత్తడం ఏమిటని రైతులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత జిల్లా అధికారుల స్పందించి రీచ్ లో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని రైతులు డిమాండ్ చేశారు.

# పెహల్గామ్ ఉగ్రదాడి పిరికిపందల చర్య...!

**-దాడి ని నిరసిస్తూ, మృతులకు నివాళిగా**

**-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 26,( ప్రజాజ్యోతి ):** పచ్చని కాశ్మీరంలో అమాయకమైన భారతీయ యాత్రికులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ, మృతులకు నివాళి గా శనివారం మిర్యాలగూడ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ) ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి అమరవీరుల స్తూపం వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజా సంఘాలు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరాగా జాతీయ జెండాలను, కొవ్వొత్తులను చేతబూని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డి. ఎస్. పి కె రాజశేఖర్ రాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కులం మతాలకు అ- తీతంగా ఉగ్రదాడిని ముక్తకంఠం తో ఖండించాలన్నారు. అమాయకులను పొట్టన పెట్టుకోవడం ఉగ్రవాదుల పిరికి చర్యగా అభివర్ణించారు. దేశంలో భిన్న కులాలు, మతాలు సంస్కృతిలకు చెందిన ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని, దేశ సమగ్రత ఐక్యతకు చిచ్చుపెట్టాలని పాకు ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని అట్టి ప్రయత్నాలను ప్రతి ఒక్క భారతీయుడు తిప్పి కొట్టాలన్నారు. కాంగ్రెస్ తరపున ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉగ్రదాడిలో మరణించిన కుటుంబాలకు మనోధైర్యం ఇవ్వాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, మృతులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




## చందూరు మాజీ ఎంపీపీ జన్మదిన శుభాకాంక్షలు



**చందూరు ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** చందూరు మండలం మాజీ ఎంపీపీ తోకల వెంకన్న పుట్టినరోజు సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేయడం జరిగింది. అతను ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ పలువురు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.